# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 15 జూన్ 2025




సిఐటియు డివైఎఫ్ఐ

## ఆధ్వర్యంలో చేగువేరా జయంతి



**కుత్బుల్లాపూర్, జూన్ 14 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ సిఐటియు షాపూర్ నగర్ కార్యాలయంలో చేగువేరా జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేగువేరా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ చేగువేరా సామ్రాజ్య వాదుల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాటం సాగించిన పోరాటమును కొనియాడారు. చే అంటే సాహసం, పోరాటంతో సామ్రాజ్యవాదులను గడగడలాడించిన విప్లవ కెరటం చేగువేరా 1928 జూన్ 14న లాటిన్ అమెరికా లోని అర్జెంటీనా దేశంలో జన్మించారు. ప్రజలను పీడించే అమెరికా లాంటి దేశాలకు సింహస్వప్నమై స్వేచ్ఛ కోసం, సమానత్వం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం నిలబడ్డాడు అని పేర్కొన్నారు. 1951 డిసెంబర్ నుంచి 1952 జూలై వరకు లాటిన్ అమెరికా దేశాలలో చేసిన మోటారు సైకిల్ యాత్ర చే జీవితంలో పెనుమార్పుకు కారణం అయింది. "చే" ను విప్లవం వైపు ఎంతగానో ఆకర్షించింది. అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చూసి చలించిపోయాడు. ఆర్థిక అసమానతలు, ఏకస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ, వలసవాదం, సామ్రాజ్యవాదుల ఫలితంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని నిర్ణయానికి వచ్చాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ లోని విషవృక్షాలు ఎంత బలంగా నాటుకున్నాయో తెలుసుకోవడానికి "చే" కు ఎక్కువ కాలం పట్టలేదు. చివరకు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చెయ్యాలని నిర్ణయానికి వచ్చాడు. అమెరికా సామ్రాజ్యవాదంతో నష్టపోతున్న దేశాలన్నీ ఒక్కటి కావాలని కోరుకున్నాడు. అందుకు సాయుధ పోరాటమే మార్గమని భావించేవాడు. లాటిన్ అమెరికా దేశాలలో దారిద్ర్యం ఎలా తిష్ట వేసిందో కళ్లారా చూశాడు. తిండి, ఇళ్లు, ఆరోగ్యం, విద్య తదితర సదుపాయాలు లేక ప్రజలు అర్ధాకలితో ఉన్న పరిస్థితులను చూసి చలించిపోయాడు. అతి తక్కువ కాలంలో క్యూబా విప్లవంలో కీలకంగా మారాడు. ఉత్తేజాన్నిచ్చే నాయకుడు "చే" నేడు మన దేశంలో అవినీతి పెరిగింది. కొద్దిమంది వ్యాపార సంస్థల లాభాల కోసం కార్మికులు, పేదలు, రైతులు, కూలీల పై భారాలు వేస్తూ సామాన్యుల పరిస్థితి మరింత అధ్వానంగా మార్చారు. మన పాలకులు ఇప్పటికే దళితులు ఆదివాసీలు మైనార్టీల పై పెద్ద ఎత్తున దాడులు ప్రారంభమయ్యాయి. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంత విధంగా నిరుద్యోగం పెరిగింది. ప్రతిఘటనపోరాటాలుచేసేందుకు ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాల్సిన అవసరం ఉంది. యువత దోపిడీ లేని, అసమానతలు లేని, సమ సమాజం కోసం "చే" స్ఫూర్తితో ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ఆది నాగరాజు, సిఐటియు జిల్లా నాయకులు పసుల అంజయ్య, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రావుల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి ఎస్.కె రఫీకి భారీ ఆర్థిక సహాయం

**-సామాజిక బాధ్యతకు నిలువెత్తు నిదర్శనం**




**హుజూర్ నగర్, గరిడేపల్లి జూన్ 14 ( నినాదం న్యూస్):** గరిడేపల్లి మండల పరిధిలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి ఎస్.కె రఫీ, గత పదేళ్లుగా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ గుర్తింపు పొందారు. అయితే ఇటీవల ఆయనకు కిడ్నీ దెబ్బతినడంతో అత్యవసరంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని స్థానికంగా ఉన్న మానవతావాదులు ముందుకు వచ్చారు. ముఖ్యంగా పెద్ద లక్ష్మయ్య ఎస్.కె రఫీ చికిత్సకు సహాయంగా రూ. 10,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సహాయం కేవలం ఆర్థికంగా కాదు, మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో యల్లావుల గురుమూర్తి, నాగరాజు కూడెలీ తదితరులు పాల్గొన్నారు. వీరి మద్దతు రఫీ కుటుంబానికి మానసిక ధైర్యాన్ని కలిగించిందని స్థానికులు తెలిపారు.

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి




**నర్సంపేట, జూన్ 14(నినాదం):** ప్రతి ఒక్కరు రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని ఏఎస్ఆర్ సేవా సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ అన్నారు. జూన్ 14 ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా నర్సంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శనివారంరాజశేఖర్ 27 వ సారి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా రక్తదాత రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్పిటల్స్ లలో రక్త నిల్వలు తగ్గిపోతున్న పరిస్థితుల్లో, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి రక్త నిల్వలు పెంచి ప్రాణదాతలు కావాలన్నారు. 18 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్నవారు ఎవరైనా రక్తదానం చేయొచ్చన్నారు. రక్తదానం చేసిన కొద్ది రోజుల్లోనే మళ్ళీ రక్తం పునరుత్పత్తి అవుతుందన్నారు. రక్తదానం చేసిన వారిలో నర్సింగ్ విద్యార్థులు, మెడికల్ షాప్అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రవికాంత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నిషియన్ లు శ్రీనివాస్, రాజేశ్వరిభాయి, నర్సింగ్ విద్యార్థులుపాల్గొన్నారు.

## శక్తిస్వరూపిణీ అమ్మవారిని కొలవడం సర్వదా విజయం చేకూరుతుంది



**కుత్బుల్లాపూర్, జూన్ 14 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజుల రామారం డివిజన్ మిథిలా నగర్ లో శ్రీ విజయదుర్గా దేవాలయ అష్టమ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శక్తిస్వరూపిణీ అమ్మవారిని కలవడం ద్వారా విజయప్రాప్తి కలుగుతుందని, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు రంగరాయ ప్రసాద్, దేవాలయ కమిటీ సభ్యురాలు రజిని, అమరేశ్వరీ, సీమవో, పద్మా, శివలీల, భవాని, వాణి, మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఠాగూర్, కార్యవర్గ సభ్యులు సురేష్, చెంగల్ రాయుడు, వెలగపూడి శ్రీనివాస్, చంద్రమోహన్, ప్రవీణ్, శివ, రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం**


**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**





**మల్లాపూర్, జూన్ 14 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం మల్లాపూర్ మండల కేంద్రంలో కే ఎమ్ ఆర్ గార్డెన్‌లో శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ పార్టీ చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన వారందరిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే సంకల్పంతో కాంగ్రె స్ పార్టీ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని గ్యారెంటీలను అమలు పరుస్తూ అభివృద్ధి సంక్షేమ వైపు ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు వచ్చిన హామీ మేరకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, పేద మధ్య తరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందన్నారు. కోరుట్ల నియోజకవర్గం మొత్తంలో సుమారు 5000 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చేర్మెన్ మానాలా మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఏలాల జలపతి రెడ్డి, ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, కొత్త దాంరాజ్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్దం సుధాకర్, నిగ రవి, ఉత్కం హన్మంతు, మాజీ సర్పంచ్ గజ్జి గంగా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కుల కార్పొరేషన్ కోసం కృషి చేస్తా



**వైరా జూన్ 14 (నినాదం న్యూస్)** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు నందు రేచర్ల బజార్ వద్ద ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కుల సన్మాన కార్యక్రమం. ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావుకి ఘనంగా నిర్వహించడం జరిగింది. పిసిసి ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రంలో కాపు కులస్తులకు ఒకే ఒక్క పదవి లభించిందని అదృష్టం నాకు దొక్కటం కోసం ప్రయత్నం చేసిన కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు కట్ల రంగారావు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి కూడా తనకు ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ, ప్రభుత్వ పెద్దలు మరియు కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుక చౌదరి, సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని కట్ల రంగారావు సన్మాన కార్యక్రమం సభలో పేర్కొన్నారు. తన రాజకీయ జీవితం 35 సంవత్సరములో నేను ఏ హోదాలో పనిచేసిన మున్నూరు కాపులు నా రాజకీయ జీవిత ఎదుగుదల్లో ఎంతో కృషి చేశారని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మున్నూరు కాపులకు కూడా టికెట్లు దక్కే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వారికి మాటిచ్చారు. సన్మాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ సోదరీ సోదరీమణులు పాల్గొన్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రాముడు, కట్ల నాగరాజు, కామిశెట్టి రవికుమార్, కట్ల సంతోష్, దాసరాజు కుటుంబరావు, య న్నం. నాగేంద్రరావు, రేచర్ల పుల్లయ్య, వీరంశెట్టి సీతారాములు, మూల దుర్గాప్రసాద్, ముదిగొండ మహేష్, ఆది శ్రీకాంత్, అక్కిశెట్టి రవితేజ, మట్టపల్లి సైదులు, దండ్యాల నరసింహారావు, రేచర్ల అసత్యం, రేచర్ల వెంకటేష్, పుప్పాల. అనంతరామయ్య, పుప్పాల సైదులు, పాలెపు సైదులు, రేచర్ల ప్రభాకర్, రేచర్ల రాము, శీలం ప్రభాకర్, కంభం పాటి. సత్యనారాయణ, రేచర్ల కారు విశ్వనాథం, రేచర్ల సైదులు, రేచర్ల చిన్న విశ్వనాథం, ఆర్ వి, రేచర్ల జనార్ధన్, నవీన్, రేచర్ల వెంకటేశ్వర్లు, కరెంటు రామారావు, పెద్ద ఎత్తున మున్నూరు కాపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పాలకుల తప్పుడు విధానాలు, అనాలోచిత నిర్ణయాల కారణంగా పదేళ్ళ క్రితం బోధన్ (నిజామాబాద్ జిల్లా), ముత్యంపేట (జగిత్యాల జిల్లా), ముంభోజిపల్లి (మెదక్ జిల్లా) లలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీలను మూసివేసిన కారణంగా చెరుకు రైతులతో పాటు షుగర్ ఫ్యాక్టరీలపై ఆధారపడ్డ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. మూసివేసిన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించాలని కోరుతూ ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్ర, అసెంబ్లీ ముట్టడి వంటి ఆందోళన కార్యక్రమాలను రైతులు చేపట్టినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్ గా, రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ కో-చైర్మన్ గా, సభ్యులుగా మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ లను సభ్యులుగా నియామిస్తూ నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీని నియమించిందనీ, ఈమేరకు కమిటీ నిజాం షుగర్ ఫ్యాక్టరీలను సందర్శించగా చెరుకు రైతులు, కార్మికుల నుంచి అభిప్రాయాలు, సలహాలను స్వీకరించి సమగ్ర నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిందనీ పేర్కొన్నారు. ఈమేరకు షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు బడ్జెట్ లో రూ. 175 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడంతో చెరుకు రైతుల్లో ఆనందోత్సాహాలను కలిగించిందన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తే చెరుకు పంటను సాగు చేసే రైతులకు గిట్టుబాటు కావడంతో పాటు రవాణా భారం తగ్గి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని ఇచ్చిన వాగ్దానం మేరకు జాప్యాన్ని నివారించి నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు .

## పట్వారిగూడెంలో వికసిత్ భారత్ సంకల్ప సభ



**దమ్మపేట, జూన్ 14(నినాదం న్యూస్):** మండల పరిధిలో పట్వారిగూడెం చెలికాని అదేమ్మ ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరరావు అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప సభ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు చిలుకూరి రమేష్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 సంవత్సరాల మోడీ పరిపాలనలో రైతులకు సబ్సిడీ కింద అందించిన ఎరువులను గురించి, వివిధ సంక్షేమ పథకాలను గురించి, పంట నష్ట ఇన్సూరెన్స్ పథకాలను గురించి రైతులకు వివరించారు. అలాగే పామాయిల్ తోటలలో ఇటీవల కొందరు రైతులు ఆఫ్ టైపు మొక్కలను నాటి నష్టపోయమని వాటిని పెంచడం వలన చాలా ఖర్చు, చాలా సమయం వృధా అయిందని రైతులు వారి ఎదుట తమ ఆవేదనను వెలిబుచ్చారు. రైతుల సమస్యలను విన్న జాతీయ రాష్ట్ర రైతు నాయకులు సమస్యను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం చేసి రైతులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉడుతనేని విశ్వేశ్వరరావు, భోగి కృష్ణ, పల్లపు శిరీష, పసుపులేటి నాగరాజు, సూరే మల్లికార్జునరావు, గూడ ముత్యాలరావు, కారం రత్నకుమారి, కారం సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ బొమ్మ లేకుండా అవార్డులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న దళిత సంఘాలు

**అల్వాల్, జూన్ 14 (నినాదం న్యూస్):** గద్దర్ తెలంగాణ ఫిల్మ్అవార్డుల ప్రాథనోత్సవానికి హైదరాబాద్ లోని హైటెక్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. సాయంత్రం, 06-00 గంటలకు అంగరంగ వైభ వంగా ఈ వేదికను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. అత్యంత ప్రతి ష్టాత్మకమైన ఈ అవ్వార్ధుల విజేతలకు అందచేసే నగదు బహు మతిని భారీగా పెంచారు. అంత బాగానే ఉంది చాల సంతోషం, వ్యక్తం చేస్తున్నాం. కాని సిల్డ్ పైన గద్దర్ గారి బొమ్మ లేదు టీజీఎఫ్ఏ తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ ఆహ్వానం పత్రిక పైన గద్దర్ బొమ్మలేదు, ముఖ్య మంత్రి ఆనుమల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమం త్రి బట్టి విక్రమార్కామల్లు, చలనచిత్ర శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, చైర్మన్ డి.జి.ఎఫ్.డి.సి. దిల్ రాజు, గార్ల బొమ్మ లు మాత్రం వేశారు. గద్దర్ పేరున అవార్డులు ఇస్తు గద్దర్ గారి బొమ్మ పెట్టకపోవడన్ని, గద్దర్ అభి మానుల సంఘం తీవ్రంగా వ్యతిరేకి స్తుంది, గద్దర్ ఒక దళితుడని పెట్టలే దా? అనుమానం వ్యక్తం చేస్తున్నాం. గద్దర్ ప్రపంచ ప్రజల ముద్దు బిడ్డా, వెంటనే సిల్డ్ పైన గద్దర్ గారిబొమ్మతో ఉన్న సిల్డ్ నే ఇవ్వాలని గద్దర్ అభి మానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, జజ్జనక కళా మండలి, తెలంగాణ అంబేద్కర్యు వజన సంఘం, ఎస్సి, ఎస్టీ, బిసి, ముస్లిం ఫ్రంట్, డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ నేషనల్ ఎస్సి. ఎస్టీ. ఫెడరేషన్ న్యూ ఢిల్లీ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేదా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టుతామనిహెచ్చరిక చేస్తున్నామని అనుగారిల హక్కుల పోరాట సమితి కార్యదర్శి సిఎల్ యాదగిరి డిమాండ్ చేశారు.

## డీజీఎం (ప)గా అనిల్‌కుమార్



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్):** శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (ప) గా అనిల్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన అరవిందరావు అర్జీ 2 ఏరియాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తొలిసారి మంత్రిగా చెన్నూర్ నియోజకవర్గానికి వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్ జూన్ 14 (నినాదం న్యూస్):** మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి...గాజ్వెల్, సిద్దిపేట, కరీంనగర్, సుల్తానాబాద్, పెద్దకాల్వల, పెద్దపల్లి, గోదావరిఖని, ఇందారం, రసూలుపల్లి, జైపూర్, వద్ద బాణాసంచా కాల్చి మంత్రికి ఘన స్వాగతం పలికి సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు డీజే సప్పుళ్లు, బ్యాండ్ బాజా, డ్యాన్సు లతో భారీ గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు... మంత్రి వివేక్ వెంకటస్వామి కామెంట్స్ జైపూర్ మండల నాయకులు ఇంత ఘన స్వాగతం పలికినందుకు చాలా సంతోషం ఎక్కడ కూడా అవినీతి లేకుండా అభివృద్ధి చేసానని గెలిపించారు. నేను ఎక్కడ కూడా అవకతవకలు లేకుండా, అక్రమాలు లేకుండా అభివృధి చేస్తాను. ఇసుక దందా బంద్ చేయాలని ఏదైతే మీరు కోరారు నేను బంద్ చూపించడం జరిగింది. అందుకే ఇక్కడ నాకు మైనింగ్ మంత్రిగా ఇవ్వడం జరిగింది రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని అన్నారు ఇసుక రాయల్ ట్యాక్స్ తో అధిక నిధులతో అభివృద్ధి చేస్తాను. ప్రజా పాలనలో ఎక్కడ కూడా అన్యాయంగా అరెస్ట్ చేయడం లేదు గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారు. నేను ప్రతీ గ్రామానికి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నాను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫ్రీ బస్, 500 లకే గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇస్తా అని మోసం చేసింది అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను. ప్రభుత్వం మనకు సన్న బియ్యం కూడా ఇవ్వడం జరుగుతుంది నేను విద్య పైన దృష్టి పెట్టీ సోమనపల్లి గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి పనులు జరుగుతున్నాయి. నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను మీకోసమే పని చేస్తానని హామీ ఇస్తున్నాను. అనంతరం జైపూర్, భీమారం మీదుగా చెన్నూర్ వరకు భారీ బైక్ ర్యాలీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌కు వెండి కిరీటంతో సత్కరించిన హేమంత్ రెడ్డి



**చెన్నూర్ జూన్ 14 (నినాదం న్యూస్):** చెన్నూరు నియోజకవర్గంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటన...మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి చెన్నూర్ వద్ద బాణాసంచా కాల్చి మంత్రికి ఘన స్వాగతం పలికి సత్కరించిన కాంగ్రెస్ నాయకులు శ్రేణులు...మంత్రి వివేక్ వెంకటస్వామిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెండి కిరీటం పెట్టి సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన చెన్నూర్ కాంగ్రెస్ నాయకులు హేమంత్ రెడ్డి దంపతులు.

## సేవకుడే నాయకుడుగా ఎదగాలంటే ప్రజల సమస్యలు పరిష్కరించాలి

- ఎంపీ ఈటెల రాజేందర్



**కుత్బుల్లాపూర్, జూన్ 14 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తా శ్రీ సాయిబాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సారథ్యంలో 11 సంవత్సరాల పాలన వికసిత్ భారత్ లో భాగంగా బీజేపీ ప్రభుత్వం చేసిన ఎన్నో గొప్ప విజయాలు గురించి ప్రజలకు కార్యకర్తలకు తెలిపారు. నాయకుడు అనేవాడు ప్రజలను తనచుట్టూ తిప్పుకునే వాడు కాదు, ప్రజలకు కష్టం వస్తే తనకు తన కుటుంబ సభ్యులకు కష్టాలు వచ్చినట్లు భావించి వాటి పరిష్కారానికి సహకరించాలని అప్పుడే ఆ నాయకుడు ప్రజల గుండెల్లో నిలుస్తాడన్నారు. ప్రజలు ఆ నాయకునికి కట్టబెట్టిన పదవి అనుభవిస్తూ ప్రజలను మోసం చేయరాదన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు నాపై నమ్మకంతో ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించి ఢిల్లీకి పంపినందుకు కృతజ్ఞతగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అభిమానులు, నాయకులు నాదగ్గరకు వచ్చే వారు బొకేలు, శాలువాలు తెవొద్దు, మీకు ఉన్న సమస్యలతో నా వద్దకు రావాలని సూచించారు. నూతన మున్సిపల్ బీజేపీ కమిటీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపి నియామక పత్రాలు అందజేస్తూ ప్రజల్లోకి వెళ్ళండి, బస్తీల్లో తిరగండి, సమస్యలు తెలుసుకొని నా దగ్గరికి తీసుకొని రండి మీకు నేను ఉన్నాను అని భరోసా ఇచ్చారు. చేతగాని కాంగ్రెస్ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లండి అని కార్యకర్తలకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్, ఇంచార్జి డి వెంకటేష్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నూతన కమిటీ సభ్యులు ఎంబరి ఆంజనేయులు, రోజా, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు తురాయి భానుగౌడ్, దమ్మగారి సీతారాంరెడ్డి, కార్యదర్శులు ఎస్ లత, తలారి రాజకుమార్, శివనాయక్, నర్సింహా చారి, సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, ఆకుల మల్లేష్, ఆకుల విజయ్, ఎం అతీష్ బాబు, వెంకటేష్ నాయక్, మాధవరెడ్డి, జీ మోహన్ రెడ్డి యశ్వంత్ రెడ్డి, యశ్వంత్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇది హైవే రోడ్డా.. యమపురికి రహదారా..

- ప్రతిరోజు ప్రయాణం చేసే స్థానిక ఎమ్మెల్యేకు గుంతల రోడ్డు కనిపించడం లేదా?
- కెజిఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర ప్రమాదాన్ని పొంచివున్న రహదారి
- చూసి చూడనట్టుగా రాజకీయ నాయకులు ఆర్అండ్బీ అధికారులు
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల జూన్ 14(నినాదం న్యూస్):** హైదరాబాద్ బీజపూర్ జాతీయ రహదారియా? యామపురి దారా? సీపీఐ రాష్ట్రా కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి కే జి ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర ప్రమాదకరంగా మారిన గుంతల మయంగా మారిన రోడ్డును పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న చేవెళ్ల పట్టణ కేంద్రంలోనీ కేజీర్ ఫంక్షన్ హాల్ దగ్గర గుంతల మయంగా మారిన రోడ్డు పరిస్థితి మాత్రం చాలా దారుణంగా ఉందని ప్రతినిత్యము ప్రజలు, రైతులు పండించే కూరగాయలు పూలు హైదరాబాద్ మార్కెట్ కు తరలించేందుకుఇదే రహదారి నుండి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారు వర్షాకాలం రాకముందే గుంతల మయంగా మారిపోయిందని రోజు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు చోద్యం చూస్తున్న రాజకీయ నాయకులు ప్రజల ప్రాణాలతో చలగాట మాడుతున్నారని గతంలో కొంతమంది యువకులు తమ సొంత డబ్బులతో మరమ్మత్తులు చేసిన వేయడం లేకుండా పోయిందని సుమారు 500 మీటర్ల మేర రోడ్డు పరిస్థితి చాలా అద్వానంగా ఉందని వాపోయారు ప్రతినిత్యము ఈ రోడ్డు పైనుండే స్థానిక ఎమ్మెల్యే ప్రయాణం చేస్తారు కానీ ఎమ్మెల్యేకు మాత్రం గుంతల మయంగా మారిన ప్రమాదకరంగా మారిన రోడ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వెంటనే రోడ్డును బాగు చేయించకపోతే 500 మంది కర్షకులతో కార్మికులతో రైతులతో ప్రజాసంఘాల నాయకులతో పార్టీ శ్రేణులతో హైదరాబాద్ బీజాపూర్ హైవేను దిగ్బంధం చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం ప్రభలింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల లలిత పడమటి పెంటయ్య యాదగిరి పాల్గొన్నారు.

## దళితులపై దాడులు పెరిగిపోతున్నాయి

- ముఖ్యమంత్రి, శాసనసభాపతి ల సొంత జిల్లాలో ఇలాంటి పరిస్థితి
- దాడులను ఖండిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు
- అధికారులు ఎవరికి కొమ్ముకాస్తున్నారు?
- దళితులకు రక్షణ ఏది?
- అక్రమ కేసులు ఎత్తివేయాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు




**కొడంగల్, జూన్13 (నినాదం న్యూస్) :** వికారా బాద్ జిల్లాలో రోజురోజుకు దళితులపై దాడులు జరగడం పెరిగిపోతుందని, ముఖ్య మంత్రి, శాసనసభాపతి లు ప్రాతినిధ్యం వహి స్తున్న తమ సొంతజిల్లాలో ఇలాంటి పరిస్థితి దాపురించడం అమానవీయ కోణం అని ప్రజా సంఘాల నాయకులు వాపోయారు. శనివారం కొడంగల్ లోని మార్కెట్ యార్డులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ప్రజాసంఘాల నాయ కులు మాట్లాడుతూ, దళితులపై దాడులు జరుగుతుంటే, దాడులకు అడ్డుకట్ట వేసి, దళితులకు రక్షణ కల్పించాల్సిన అధికారులు అధికార పక్ష నాయకులకు కొమ్ముకాస్తు, దళితులకు న్యాయం చేయడం లేదని మండిప డ్డారు. ఇటీవల తాండూరు మండలం లోని బెల్కటూరు గ్రామంలో దళిత యువకుడి పెళ్ళి ఊరేగింపు ను అక్కడి గ్రామస్థులు అడ్డు కోవడం సరికాదని, ఈవిషయంలో తాండూరు డిఎస్పీ కార్యాలయం ముట్టడికి ప్రయత్నిస్తే, ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి, కేసులు నమోదు చేశారని, ప్రశ్నిస్తే కేసులు పెడతారా? ప్రజాపాలనా అంటే ఇదేనా అంటూ ఘాటుగా విమర్శిం చారు. గత ఏప్రిల్ నెల అంబేద్కర్ జయంతి ఊరేగింపు ను కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కుదురుమళ్ళ గ్రామంలో అడ్డుకో వడం తో పాటు దళితులను గ్రామ బహిష్కరణ చేశారని, పర్సాపూర్ గ్రామానికి చెందిన దళిత రైతు ఇస్సప్ప కు నష్టపరిహారం ఇవ్వకుండా, రైతు అనుమతి తీసుకోకుండా పొలంలో నుండి రోడ్డు వేస్తున్నారని, తనకు న్యాయం జరగాలని కోరుతున్న రైతు ఇస్సప్ప ను చంపేస్తామని, అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు గురిచేస్తున్నారనీ, రేగడిమైలారం గ్రామంలో దళిత రైతు బాలప్ప పొలం నుండి కూడా రైతు అనుమతి తీసుకోకుండానే, రైతుకు నష్టపరి హారం ఇవ్వకుండానే రోడ్డు పనులు ప్రారంభిం చారని, రోడ్డు పనులు ఆపండని అడిగిన రైతు బాలప్ప ను గిరిజనుల చేత కొట్టించారనీ, ఈవిధంగా దళితులపై దాడులు జరుగుతున్న ఎప్పటికప్పుడు అధికారులకు విన్నవిస్తున్నా మనీ, ఐనప్పటికీ దళితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దళితులపై దాడులు జరుగుతుంటే అధికారులు న్యాయం చేయడం లేదని, వీటిని ముఖ్యమంత్రి, శాసన సభా స్పీకర్ పట్టించుకోవడం లేదని, ఇలాగే జరిగితే దళితులకు ఆశ్రయం ఎక్కడ? అని అసహనం వ్యక్తం చేశారు. దళితులపై దాడులు జరుగుతుంటే బిసి లు, ఎస్టీ లు ప్రేక్షక పాత్ర వహించడం సరికాదని, బహుజన పోరాటం లో బిసి లకు రాజ్యాధికారం దిశగా దళితుల మైన మమ్మల్ని వాడుకుంటూ న్నారనీ, దాడులు జరుగుతున్నపుడూ మాత్రం తోడుగా రావడం లేదని, ఇకనైనా బిసి లు కలిసి రావాలని కోరారు. దళిత పక్షపాతి గా చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇకనైనా దళితులపై జరుగుతున్న దాడులకు అడ్డుకట్టవేయాల న్నారు. ఇకనైనా దళితులు చైతన్యం కావాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాసంఘాల పిలుపు మేరకు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షుడు కె. శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, అంబేద్కర్ ప్రజాసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు. రమేష్ బాబు, డివిఎంసి మెంబర్ దస్తప్ప, కెవిన్ పిఎస్ జిల్లా నాయకులు లక్ష్మప్ప, దప్పు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉదయాస్తమానం సేవలు

- సమాజ సేవే వాసవి క్లబ్ లక్ష్యం
- వాసవి మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి
- వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, సతీష్





**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ట్ డస్క్(ఉదయాస్తమాన సేవ) కార్యక్రమం స్థానిక గీత మందిర్ లో ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ జమ్మికుంట అధ్యక్షులు అయితా రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణిగుంట రాజు ఆధ్వర్యంలో డాన్ టు డాస్క్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వివిధ సేవలను వాసవి క్లబ్ ద్వారా అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఉదయాస్తమానం సేవ లో భాగంగా గీతా మందిరం దగ్గర గరుకుస్తంభం ఏర్పాటు చేయడం జరిగిందని, రైతుకు సన్మానం చేసి హెడ్ లైట్ అందించామని అలాగే చెప్పులు కుట్టే వారికి సన్మానం చేసి గొడుగు వితరణ చేయడం జరిగిందని తెలిపారు. సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా మూడు సిమెంట్ బెంచీలను మూడు చోట్ల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిం దని అందులో ఒకటి బస్టాండ్ లో ఇంకొకటి సంతోష్ మాత గుడి దగ్గర ఆంజనేయ స్వామి (రైల్వే స్టేషన్ దగ్గర) దేవస్థానం వద్ద ఏర్పాటు చేశామని తెలిపారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సహ కారం అందిస్తున్న దాతల సేవలను మర్చిపోలేని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గెల్ల కృష్ణ వేణి ఏల్లంకి లచ్చయ్య ఐపీసీ తంగళ్ళపల్లి రాజ భాస్కర్ ఆర్ సి అయిత రమాదేవి జోనల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాసు అధ్యక్షుడు అయితు రమేష్ ప్రధానకార్యదర్శి గుడివాడ వెం కట సతీష్ కోశాధికారి రేణికుంట రాజు జిల్లా బాధ్యులు రావికంటి మధుబాబు రావి కంటి నీలకంఠం గంప సురేందర్ వ్యాం సాని రమేష్ బాబు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

**వాసవి క్లబ్ సేవలు అభినందనీయం..**

సమాజంలో సేవ చేయాలని సంకల్పం ఒక ఆర్యవైశ్యులకే ఉంటుందని అందులో ఎలాంటి స్వార్థం లేకుండా నిష్పక్షపాతంగా సేవ అందించే క్లబ్ గా వాసవి క్లబ్ కు మంచి పేరు ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిరుపేదలు లబ్ధిదారులు అన్నారు. వాసవి మాత ఆశీస్సులతో వైశ్యులు సుభిక్షంగా ఉండాలని సమాజ సేవ చేయాలంటే అవి వారితోనే సాధ్యమవుతుందని వారు ఆశీర్వదించారు. ఏ చిన్న కార్యక్రమమైన సంతోషంతో సేవ చేస్తూ సాధ్యమైనంతవరకు నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడంలో జమ్మికుంట వాసవి క్లబ్ ముందు వరుసలో ఉంటుందని వారు తెలిపారు.

## మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కోమిరెడ్డి లింగారెడ్డి

**మెట్పల్లి, జూన్ 14 (నినాదం న్యూస్) :** జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు నూతన మంత్రి వర్గంలో తెలంగాణ ప్రభుత్వంచోటు కల్పించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గ పరిధిలో గల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమి రెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో ఎస్సీ ఎస్టీ మైనారిటీ ట్రాంజెండర్ ట్రైబల్ మైనారిటీ వెల్ఫేర్ సీనియర్ సిటిజన్స్ శాఖమంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టి శుభాకాంక్షలు తెలియ జేసినారు, ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బండ లింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య, పట్టణ కాంగ్రెస్ నేత ఖమ్మం నాగరాజు మెట్ పల్లి పట్టణానికి చెందిన యువ నేత సోమిడి శివ, వెంకట్రావు పేట మున్నూరు కాపు సంఘ ప్రతినిధి వేషాల శేఖర్ రెడ్డి, బండలింగాపూర్ సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ నోముల కృష్ణమూర్తి, రిషిత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కుడి కారపు ఈశ్వర్ రెడ్డి, యుసుఫ్ నగర్ గ్రామ కాంగ్రెస్ నేత పులి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ యువ నాయకుడు వెంకి, మరియు వందమంది కోరుట్ల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రివర్యులు అల్లూరి లక్ష్మణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి

- మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్



**మహేశ్వరం జూన్ 13 (నినాదం న్యూస్) :** యువత స్వయంకృషితో ఎదగాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. శనివారం మండలంలోని సలార్పూర్ గ్రామంలో మౌనిక మహేష్ దంపతులు నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ మణికంఠ డిజిటల్ ఫోటో స్టూడియోను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు ఎంపీటీసీ ప్రియ రమేష్ మాజీ డైరెక్టర్ లాక్ అలీ మాజీ వార్డు సభ్యులు బాబా శంకర్ జగన్ నాయకులు అంజద్ నరేష్ హైదర్ జంగయ్య రమేష్ గోపాల్ కుమార్ లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ దారుణం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జూన్14 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివా రం కుషాయిగూడ లో ఆయన మాట్లాడుతూ... ఏసీబీ అధికారులు గతంలో నోటీసులు ఇచ్చి కేటీ ఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేక పోయారని ఆయన గుర్తు చేశారు. ఫార్ములా–ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అవినీతి , అక్రమాలు జరగకుండా రాజకీయ కక్షతో నోటీసుల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో ఫార్ములా–ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తున్న బి.ఆర్.ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ, కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఆయన చెప్పారు. ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఆయన స్పష్టం చేశారు.

## రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలురాయితీ పై అందించాలి

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



**కొడంగల్, జూన్ 13 (నినాదం న్యూస్) :** రైతాంగానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, సాగు యంత్రాలు సబ్సిడీపై అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కోడంగల్ లోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం వానాకాలం సీజన్ ముందుగానే ప్రారంభమైన నేపథ్యంలో రైతాంగ మంతా ఎంతో ఆశతో వ్యవసాయ పనులు ప్రారంభించారన్నారు, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకరాకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేస్తున్నరని, గతంలో మాదిరిగానే కల్తీ విత్తనాలతో నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, సబ్సిడీతో రైతులకు సరిపడ్డ విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం పెంచాలన్నారు, రైతులందరికీ పంట బీమా ప్రీమియం ప్రభుత్వమే భరించాలని అన్నారు, వెంటనే ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందించాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఎప్పుడు అమలవుతుందోనని అన్నదాతలు ఎదురుచూస్తున్నారన్నారు, పాలకుల నిర్లక్ష్యంతో ఈ పథకంపై నీలినీడలు కమ్ముకున్నాయన్నారు, వ్యవసాయంలో యంత్రాల వినియోగాన్ని పెంచి అన్నదాతలకు కూలీల ఖర్చును తగ్గించడమే కాకుండా సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పత్తాలేకుండా పోయిందన్నారు, మరోవైపు ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందా అని రైతులు కళ్లల్లో వత్తులేసుకొని ఎదురు చూస్తున్నార న్నారు, రైతులకు 50 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు, పనిముట్లను ప్రభుత్వం అందజేసేదని, ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం రాయితీతో ఇచ్చేవారన్నారు, ట్రాక్టర్లతో పాటు పొలం దున్నడానికి ఉపయోగపడే కల్టివేటర్, రొటోవేటర్, పవర్ టిల్లర్, వరి నాటు యంత్రాలు, పవర్ వీడర్, పురుగుల మందు పిచికారి యంత్రాలు, ఇతర వ్యవసాయ అనుబంధ పరికరాలను రాయితీపై అందించేదన్నారు, ఈ పథకాన్ని ప్రభుత్వం నిలిపివేయడంతో రైతులకు పెట్టుబడి భారం పెరిగిందన్నారు, ఒక్కో వ్యవసాయ పరికరాన్ని బయట కొనుగోలు చేయాలంటే రైతులకు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతోందని ప్రభుత్వం సబ్సిడీ యంత్రాలను రైతులకు అందించాలన్నారు.

## నీట్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల విజయకేతనం




**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్) :** శనివారం రోజున ప్రకటించిన ఆల్ ఇండియా నీట్ 2025 ఫలితాలలో కరీంనగర్ నారాయణ కాలేజ్ విద్యార్థులు అదుభూతమైన ఫలితాలు సాధించారు. విద్యార్థులు ఎస్. సాయిచంద్ 487, ఏ. జగదీష్ 406, బి సంస్కృత 376, కే సంజీవ్ 362 మార్కులు సాధించి విజయకేతనం ఎగుర వేసినారు. ఈ సందర్భంగా కరీంనగర్ నారాయణ జూనియర్ కాలేజ్ అసోసియేట్ డీన్ కే రమేష్ రెడ్డి, ఏజీఎం ఎస్ తిరుపతి సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఇట్టి కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల జిఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు కోర్డిన్ ఎన్ నటరాజ్ విద్యార్థుల తల్లిదండ్రులని అధ్యాపకలని అభినందించారు.

## కళ్యాణ లక్ష్మి.షాదీముబారక్ పేద ప్రజలకు వరం

- చెక్కులను అందజేసిన మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూన్ 14( నినాదం న్యూస్) :** వినాయక్ నగర్ డివిజన్‌కు చెందిన లబ్ధిదారు లకు మల్కా జ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కుల ను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. వినాయక నగర్ డివిజన్ కీ చెందిన లబ్ధిదారులు గోవర్ధన్ 28500, విష్ణుమూర్తి 36,000, గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన లబ్ధిదారులు శ్రీరామమూర్తి 75,000. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, ఇబ్రాహీం , సురేష్, బాలకృష్ణ, సర్వేశ్ యాదవ్, పేపర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

